రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

ఆలయంలో అర్చకుల ఆశీర్వచనం అనంతరం స్వామి వారి ప్రసాదాన్ని అందజేస్తున్న ఈవో రామకృష్ణ

వేములవాడ టౌన్, జూన్ 19 : రాజకీయాలకు అతీతంగా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక బుధవారం రాత్రి మొదటిసారి రాజన్నను దర్శించుకున్న అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. రాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం వచ్చానన్నారు. ఇక్కడికి వచ్చే భక్తుల సౌకర్యాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఆలయ అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని అన్నారు. వీరి వెంట బీజేపీ నాయకులు చెన్నమనేని వికాస్‌రావు, రేగుల మల్లికార్జున్, పట్టణాధ్యక్షుడు రేగుల సంతోశ్ బాబు, ఎర్రం మహేశ్, అల్లాడి రమేశ్, కుమ్మరి శంకర్, గోపు బాలరాజు, బండ మల్లేశంతోపాటు నాయకులు, కార్యకర్తలున్నారు. అంతకుముందు వేములవాడ వచ్చిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ వారికి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆలయంలో వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేయగా, వారికి ఆలయ ఈవో రామకృష్ణ వారికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ ఈవో రామకృష్ణ, ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేశ్‌కుమార్, అధికారులున్నారు .

మార్కండేయ స్వామి ఆలయంలో పూజలు

సిరిసిల్ల టౌన్, జూన్ 19: సిరిసిల్లలోని మార్కండేయ ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, పద్మశాలీ అనుబంద సంఘాల నాయకులు, వస్త్ర పరిశ్రమ నాయకులు, తదితరులున్నారు.

నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

కలెక్టరేట్, జూన్ 19 : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి అన్నారు. బుధవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సుమన్ మోహన్ రావు సమక్షంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ, బుధవారం జిల్లాలో ఉన్న ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు విధిగా తల్లిదండ్రులు, పిల్లలకు జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. 1నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. ఇక్కడ డీఎంహెచ్‌వో సుమన్ మోహన్‌రావు, డీపీవో వీరబుచ్చయ్య, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, డీఈవో రమేశ్ కుమార్, డీఐఈవో మోహన్, ప్రోగ్రాం అధికారి రజిత, నయూమా, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేశ్ ఉన్నారు.

పోలీస్ సేవలు భేష్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- సీసీ కెమెరాలు పారంభం

వేములవాడ, జూన్ 19: శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న పోలీసు శాఖ పనితీరు భేషుగ్గా ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న ఆలయ నిధులు రూ.10 లక్షలతో వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన 45 సీసీ కెమెరాలను పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేయగా వాటిని ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు, నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వేములవాడలో దేవాదాయ శాఖ సహకారంతో పట్టణ పరిధిలో 45 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యమని, ప్రజల రక్షణ భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పని చేస్తున్నారన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, ఆలయ ఈఈ రాజేశ్, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, అంజయ్య, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, కౌన్సిలర్లు, నాయకులున్నారు.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ అఖిల్ మహాజన్

కలెక్టరేట్: కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ సభ్యులు


వేములవాడ: కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు పూల బొకేను అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కౌన్సిలర్లు

కలెక్టర్‌కు పాలకవర్గాల శుభాకాంక్షలు

కలెక్టరేట్, జూన్ 19 : నూతన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నూతన కలెక్టర్‌ను సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గంతో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు ఉన్నారు. అలాగే, నూతన కలెక్టర్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అడ్డగట్ల మురళి ఉన్నారు. అలాగే కలెక్టర్‌ను సిరిసిల్ల ఆర్డీవో ఎల్ రమేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌కు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వేములవాడ, జూన్ 19: కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝాను పలువురు ప్రజాప్రతినిధులు కలిశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, రాష్ట్ర దేవాలయాల కో చైర్మన్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ కలిసి పూల బొకేతోపాటు రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ మున్సిపల్ కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి రాంచందర్, నరాల శేఖర్, గోలి మహేశ్, నాయకులు రామతీర్థపు రాజు, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, నీలం శేఖర్, క్రాంతికుమార్ తదితరులున్నారు.

కలెక్టరేట్: కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఆర్డీవో ఎల్.రమేశ్

వేములవాడ: కలెక్టర్‌కు రాజన్న ప్రసాదం అందజేస్తున్న ఉపాధ్యాయుల చంద్రశేఖర్

ప్రతిభ చూపిన విద్యార్థినికి సన్మానం

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని గంగిపల్లి దివ్యను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, అధ్యాపకులు

వేములవాడ, జూన్ 19: వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ రెండో సంవత్సరం పూర్తి చేసిన గంగిపల్లి దివ్యను బుధవారం ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ ఘనంగా సన్మానించి సత్కరించారు. నిరుపేద కుటుంబానికి చెందిన దివ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ రెండో సంవత్సరం పూర్తి చేయగా 939 మార్కులు సాధించి ప్రతిభ చూపిందని తెలిపారు. మొదటి కౌన్సిలింగ్‌లోనే హైదరాబాద్‌లోని కోటి మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్‌లో సీటు సాధించినందున ఆమెను సత్కరించి సన్మానించామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్, అశోక్, అంజయ్య, మహేందర్, మహేందర్ రెడ్డి, భరత్, గోపి, దేవయ్య, సంతోష్, రవీందర్, లత, స్వప్న, మంగమ్మ, అరుణ తదితరులున్నారు.

శాంతి దీక్షకు తరలిన కళాశాల యజమానులు

హైదరాబాద్‌లో తలపెట్టిన శాంతి దీక్షకు తరలి వేళ్తున్న వేములవాడ ప్రైవేట్ కళాశాలల యజమానులు

వేములవాడ, జూన్ 19: పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్‌లో తలపెట్టిన శాంతి దీక్షకు ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యజమానులు బుధవారం తరలి వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.1800 కోట్లు టోకెన్లు ఇచ్చినప్పటికీ నిధులను విడుదల చేయలేదని యజమానులు అన్నారు. కళాశాలల నిర్వహణ చాలా ఇబ్బందికరంగా మారిపోయినందున ఇప్పటికైనా ప్రభుత్వం తొందరగా పెండింగ్ టోకెన్లను విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలు సంఘం ద్వారా అన్ని కళాశాలల యజమానులు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ వద్ద శాంతి దీక్షను చేపట్టినట్లు తెలిపారు. తరలివెళ్లిన వారిలో శాతవాహన యూనివర్సిటీ యాజమాన్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆయాచితుల జితేందర్ రావు, కోశాధికారి శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, నీలి భూమేశ్, విష్ణు అధ్యాపకులున్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఆలయ ఈవో రామకృష్ణ

వేములవాడ టౌన్, జూన్ 19 : వేములవాడ రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌పై బుధవారం కరీంనగర్‌లోని ఫార్చూన్ మెడికేర్ దవాఖాన వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆలయ ఈవో రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సౌకర్యార్థం ప్రారంభించిన ఈ మెడికల్ క్యాంపులో ఉద్యోగులు ఉచితంగా మెడికల్ టెస్టులు చేయించుకున్నారు. ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు, సిబ్బంది ఉన్నారు.

మిత్రుల ఔదార్యం

సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సహాయాన్ని అందజేస్తున్న హనుమకొండ మిత్రులు

చందుర్తి, జూన్ 19: ఇటీవల ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి పడి రెండు కాళ్లు విరిగి మంచానికే పరిమితమైన చందుర్తి మండల కేంద్రానికి చెందిన పిట్టల మంజుల కుటుంబానికి హన్మకొండ మిత్రులు సాయం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. బుధవారం సీఐ వెంకటేశ్వర్లతో కలిసి మంజుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేసి నగదుతోపాటు నిత్యావసర సరుకులు, మాత్రలు, పండ్లు అందజేశారు. బాసటగా నిలిచిన నూగురి చంద్రమోహన్ , మామిండ్ల శ్రీధర్ రెడ్డి, మిత్ర బృందం సభ్యులను పలువురు అభినందించారు. ఇక్కడ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ఎండీ అజీమ్, నాయకులు పులి సత్యం, దారం చంద్రం, ప్రవీణ్‌రావు, మేడిశెట్టి మధు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (సర్వింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

CHANGE OF NAME
I, ERRABELLI SAMPATH RAO (New Name) Previously called A. SAMPATH RAO (Old Name) and R/o H.No. 1-107, Gandrapalli (Vill), Jammikunta (Mdl), Karimnagar Dist. - 505 475, T.S., India Solemnly declare.

సంపాదించుకోవచ్చు
★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-311301

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఆగిన నిరుపేద యజమాని గుండె

- ఆర్థికంగా సహాయం అందించిన ట్రస్ట్ సభ్యులు

బాబురావు కుటుంబ సభ్యులకు సాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

వేములవాడ, జూన్ 19: కూలీ చేసుకుంటే కానీ కడుపు నిండని కుటుంబ యజమాని అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందగా ఆ కుటుంబం రోడ్డున పడింది. దీంతో కనీసం దారి ఖర్చులకు కూడా చిల్లిగవ్వ లేకపోవడంతో 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్టు స్పందించి ఆర్థిక సహాయం అందించి ప్రశంసలు అందుకున్నది. వేములవాడ పట్టణంలోని భగవంత రావు నగర్‌లో మహారాష్ట్రకు చెందిన బాబురావు(55) కుటుంబంతో 20 సంవత్సరాలుగా ఇక్కడే ఉంటూ కూలీ పని చేసుకుని జీవనోపాధి పొందుతున్నాడు. బుధవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో బాబురావు మృతి చెందాడు. స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు కనీసం చేతిలో చిల్లి గవ్వ కూడా లేకపోవడంతో ఆమె బాధలు స్థానికుల ద్వారా తెలుసుకున్న 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మానవతా దృక్పథాన్ని చూపించారు. వెంటనే రూ.8,116ను హింగె శివం, సుమన్ శర్మ, బాలకృష్ణ, శేఖర్ తదితరులు బాధిత కుటుంబానికి అందజేశారు.

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూన్ 19 : రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖాధికారి అజ్మీరా రాందాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూళ్లల్లో 4వ తరగతి 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశానికి మండల స్థాయిలో ఈనెల 21 నుంచి 25 వరకు ఎంపికలు జరుగుతాయని వెల్లడించారు. ఈ సెలక్షన్స్‌లో పాల్గొనే విద్యార్థులు సంబంధిత మండల విద్యాధికారిని ఈనెల 20లోగా సంప్రదించాలన్నారు. వివరాలకు 9440239783లో సంప్రదించాలని ఆయన కోరారు.

నేరాలను నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్

తనిఖీ చేస్తున్న పోలీసులు

రుద్రంగి, జూన్ 19: నేరాలను నియంత్రించేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం నిర్వహిస్తున్నామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి అన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు బుధవారం రుద్రంగి మండల కేంద్రంలోని నేవూరిపల్లె కాలనీలో వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి నేతృత్వంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం నిర్వహించారు. ఉదయం 5 నుంచి 8 గంటల వరకు నేవూరిపల్లె కాలనీలోని ప్రతి ఇంటిలో సోదాలు చేశారు. వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు గ్రామాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం నిర్వహిస్తున్నామన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు అశోక్, శ్రీకాంత్, సుమారు 30 మంది పోలీసు, డిస్ట్రిక్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌తో ఉజ్వల భవిష్యత్

వేములవాడ రూరల్, జూన్ 19: పాలిటెక్నిక్ కోర్సుతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని వేములవాడ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం 420 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. సత్వర ఉద్యోగావకాశాలకు, ఉన్నత విద్యకు, స్వయం ఉపాధికి పాలిటెక్నిక్ విద్యార్థులకు మంచి అవకాశాలు దొరుకుతున్నాయని పేర్కొన్నారు. ఈనెల 23 నుంచి మొదటి విడుత ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందన్నారు.

నేతన్నల సమావేశాన్ని విజయవంతం చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రమణ

మాట్లాడుతున్న నాయకులు రమణ, రమేశ్

కలెక్టరేట్, జూన్ 19 : పవర్‌లూం పరిశ్రమలో నెలకొన్న సమస్యలపై నేతన్నలకు ఉపాధి కల్పించాలనే విషయమై ఈనెల 21న జరుగనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోడం రమణ, మూషం రమేశ్ కోరారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పరిశ్రమలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించి నేతన్నలకు ఉపాధి కల్పించాలన్నారు. సిరిసిల్ల పవర్‌లూం పరిశ్రమలో 10 హెచ్‌పీలు దాటిన వారికి విద్యుత్ సబ్సిడీ తొలగించి ఇండస్ట్రీ థర్డ్ కేటగిరీగా పరిగణించి యూనిట్ 8.50 వరకు విద్యుత్ బిల్లు వసూలు చేయడం వల్ల విద్యుత్ చార్జీల భారాన్ని తట్టుకోలేక పవర్‌లూం పరిశ్రమలన్నీ మూతపడుతున్నాయన్నారు. పాలిస్టర్‌కు గిరాకీ లేక బీములు ఇచ్చే యజమానులు కరెంటు సమస్య లేనివారు కూడా ఆసాములకు బీములు ఇవ్వడం లేదని ఎంతో కొంత నడిపించే వారు కూడా కరెంటు సమస్యతో నడిపించకుండా పోతున్నారన్నారు. వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన పవర్‌లూం కార్మికులు ఆసాములకు, వార్పిన్, వైఫని కార్మికులు, జాఫర్లు, కండెలు చుట్టేవాళ్లు, గుమాస్తాలు వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి ఒక్కరికీ కూడా పనిలేకుండా పోయిందన్నారు. రోజురోజుకూ సాంచాలు పగులగొట్టి ఇనుప సామాన్లకు అమ్ముతున్నారన్నారు. అందులో భాగంగానే సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూన్ 21 శుక్రవారం ఉదయం 10 గంటలకు నెహ్రూ నగర్‌లోని భవాని ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన ప్రతి ఒక్కరూ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరం

తెలంగాణ చౌక్, జూన్ 19: మైనర్లను వాహనాలు నడపమని ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా గత వారంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పట్టుపడిన తల్లిదండ్రులు, మైనర్లకు బుధవారం జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించి 361 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు తెలియని మైనర్లకు వాహనలిచ్చి ప్రోత్సహించవద్దని సూచించారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇక్కడ డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ సదన్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐలున్నారు.

జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్ సస్పెన్షన్

గంభీరావుపేట, జూన్ 19: గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌తోపాటు బిల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గంభీరావుపేట గ్రామ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ శిరీష గ్రామంలో వసూలు చేసిన ఇంటి పన్ను రూ.12లక్షలా93 వేల921, అలాగే బిల్ కలెక్టర్ శ్రీహరి వసూలు చేసిన ఇంటి పన్నులు రూ.2 లక్షలా40 వేల100 ట్రెజరీలో జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడ్డారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిని మండల పంచాయతీ అధికారి నివేదిక ప్రకారం సస్పెండ్ చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

డీటీఆర్ ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, జూన్ 19: ఓవర్‌లోడ్ సమస్యను తగ్గించేందుకు రాగట్లపల్లిలో నూతన డీటీఆర్(డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్)ను సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రారంభించారు. బుధవారం విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఈ పృథ్వీధర్ ఉన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు

ఇల్లంతకుంట, జూన్ 19 : కందికట్కూర్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు బుధవారం పూజలు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వేణు రావు, నాయకులున్నారు.

పుస్తకాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

ఇల్లంతకుంట, జూన్ 19 : ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జి ఎంఈవో బన్నాజి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన కేరళ మోడల్ స్కూల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను తరలిస్తున్నారనే సమాచారం మేరకు మండల యూత్ నాయకుడు మామిడి రాజు పాఠశాలకు చెందిన బస్సును ఆపి పరిశీలించాడు. అందులో ప్రభుత్వం అందించే పాఠ్య పుస్తకాలను విక్రయించడానికి తీసుకువస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంఈవోకు సమాచారం ఇచ్చాడు. ఎంఈవో పాఠశాలకు వచ్చి పరిశీలించగా ఒక గదిలో పాఠ్య పుస్తకాలు ఉండడంతో ఆ రూంను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు ఉన్న బస్సును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రైవేటు పాఠశాలలు నడిపిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులున్నారు.

ఎస్పీని కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ మూవ్‌మెంట్ సభ్యులు

సిరిసిల్ల రూరల్, జూన్ 19: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ మూమెంట్ నూతన జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్పీ అఖిల్ మహాజన్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా